

## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**మాసాయిపేట మార్చి 11 (ప్రజాస్వరం)**

మండలం లోని పోతాన్ శెట్టిపల్లిలో అండర్ డ్రైనేజ్ పనులకు సర్పంచ్ ప్రశాంత్ ఆధ్వర్యంలో శంకుస్థాపన నిర్వహించారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య లేకుండా ఉండేందుకు పనులు నిర్వహిస్తున్నట్లు ప్రశాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కిరణ్ నాయక్, వార్డు మెంబర్లు సందీప్ రెడ్డి, భాగ్యలక్ష్మి, ధనమ్మ, స్వామి, కృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.



## మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

**మాసాయిపేట్ మార్చి11 (ప్రజాస్వరం)**

మండల కేంద్రంలో మైనర్ బాలురు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ త్రిబుల్ రైడింగ్తో ప్రమాదాలకు కారణమవుతున్నారు. అధికారుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గారాబం కంటే పిల్లల ప్రాణాలు, భవిష్యత్ ముఖ్యమని, మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను గ్రామస్థులు కోరుతున్నారు.

## ధర్మవీర్ శంభాజీ మహారాజ్ బలిదాన్ దివస్ సందర్భంగా ఆరే మరాఠి సంఘం ఇచ్చోడ ఆధ్వర్యంలో నివాళులు...

**ఆదిలాబాద్ జిల్లా మార్చి 11 (ప్రజాస్వరం)**

ధర్మవీర్ శంభాజీ మహారాజ్ బలిదాన్ దినోత్సవం సందర్భంగా ఇచ్చోడ మండల కేంద్రంలోని ఆరే మరాఠి సంఘం కార్యాలయంలో ఆరే మరాఠి సంఘం,ఇచ్చోడ ఆధ్వర్యంలో శంభాజీ మహారాజ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు... ఈ సందర్భంగా నెల రోజుల పాటు ఔరంగజేబ్ నెల రోజుల పాటు శంభాజీ మహారాజ్ ను బంధించి చిత్రహింసలకు గురిచేసిన స్వాభిమానాన్ని విడువకుండా ధైర్యంగా పోరాడి వీరమరణం పొందిన ధర్మవీర్ శంభాజీ మహారాజ్ త్యాగాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు... ఈ సందర్భంగా శంభాజి మహారాజ్ బలిదాన్ మాసం సందర్భంగా 11 రోజులు చెప్పులు లేకుండా దీక్షను పూర్తి చేసిన కదం చంద్రకాంత్ ను ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు... ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఆరే మరాఠి సంఘం అధ్యక్షులు సాయికిరణ్ జాధవ్,ఉపాధ్యక్షులు పాన్ పట్టే సుభాష్,ప్రధాన కార్యదర్శి పొడే అనిల్, కోశాధికారి మెండల్కర్ లక్ష్మణ్, కార్యదర్శి కదం చంద్రకాంత్, సభ్యులు కదం శివకాంత్, అడ్వైసరి కమిటి సభ్యులు దుక్రే మనోహర్, సభ్యులు ప్రభుదయాళ్ తదితరులు పాల్గొన్నారు...



## ధూమపాన నిర్మూలనలో మీడియా పాత్ర కీలకం

**సికింద్రాబాద్, మార్చి 11 ( ప్రజా స్వరం ):**

ధూమపానం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని నిపుణులు పేర్కొన్నారు. 'నో స్మోకింగ్ డే' సందర్భంగా బుధవారం కవాడిగూడలో పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) ఆధ్వర్యంలో మీడియా వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ శ్రీగణ, ఎన్‌టీఈపీ ఐఈసీ అధికారి ఎస్. జితేంద్ర ధూమపానం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, క్షయవ్యాధి ముప్పు మరియు నివారణపై అవగాహన కల్పించారు.పొగాకు వినియోగం వల్ల అనేక వ్యాధుల ముప్పు పెరుగుతుందని, పొగ తాగేవారితో పాటు పరోక్షంగా పొగ పీల్చే వారికీ ప్రమాదమని తెలిపారు. అలాగే టీబీ వ్యాధి లక్షణాలు ,తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ పై నిపుణులు వివరించారు. పౌష్టికాహారంతో పాటు మంచి తాగునీరు తీసుకుంటే ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుందన్నారు.దీని వలన చాలా రకాల వ్యాధులు మనకు హాని చేయలేవన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ తహసీల్దార్ మాచన రఘునందన్‌తో , పీఐబీ ప్రతినిధులు గాయత్రి, శివచరణ్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఫోటో క్యాప్చర్ కాకపోవడంతో పనులు చేయని ఉపాధి కూలీలు....

- **పాత పద్ధతిన ఉపాధి పనులు నిర్వహించాలని కూలీల నిరసన**

**చిన్న శంకరంపేట మార్చి 11 (ప్రజాస్వరం ) :**



పాత సిస్టం ప్రకారమే పనులు కల్పించాలని ఫోటోలు క్యాప్చర్ కాకపోవడంతో పనులు చేయక ఇంటికి వెళ్లడం జరుగుతుందని అధికారులు స్పందించి ఉపాధి కూలీలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఉపాధి కూలీలు డిమాండ్ చేశారు, చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో అటవీ ప్రాంతంలోని కాముని చెరువు సమీపంలో ఉపాధి పనులలో భాగంగా కందకాల తవ్వకం చేపట్టారు, ఉదయం ఏడు గంటలకు పనులు చేపట్టే ప్రదేశానికి సుమారు 70 మంది కూలీలు పనులు చేసేందుకు వెళ్లగా ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి వారి ఫోటో క్యాప్చర్ చేయడం కోసం ఏడు గంటల నుండి సుమారు పది గంటల వరకు కొంతమంది ఫోటోలు మాత్రమే క్యాప్చర్ కావడంతో వారు మాత్రమే పని చేపట్టారు, ఫోటో దీంతో క్యాప్చర్ కాలేని కూలీలు ఇంటికి తిరిగి వెళ్లారు ఉపాధి పనులు పాత సిస్టం ప్రకారమే కొనసాగించాలని ఉపాధి కూలీలు నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి పనులు చేసేందుకు ఉదయం ఏడు గంటలకే పని ప్రదేశాలకు వెళ్లడం జరిగిందని, నూతనంగా చేపట్టిన ఫోటో క్యాప్చర్సిస్టమ్ లో ఫోటోలు క్యాప్చర్ కాకపోవడంతో పనులు చేయలేకపోతున్నామని ఉదయం ఏడు గంటలకు వస్తే 10 గంటలకు ఫోటో క్యాప్చర్ కావడంతో నాలుగు గంటల పాటు పూర్తిగా ఎండలోనే పనులు చేయవలసి వస్తుందని దీంతో అనారోగ్యాల పాలవడం కావడం జరుగుతుందని సుమారు మూడు కిలోమీటర్ల దూరం వచ్చి పనులు చేపట్టడం జరుగుతుందని వారు వాపోయారు ఫోటో క్యాప్చర్ కానీ ఉపాధి కూలీలు ఇంటికి తిరిగి వెళ్ళిపోయారు, పనులు లేని సమయంలోనే ప్రభుత్వం ఉపాధి పనులు కల్పించడం జరుగుతుందని దీంతో ఫోటో క్యాప్చర్ కాకపోవడంతో పనులు చేయలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు వాపోయారు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి తోపాటు పంచాయతీ కార్యదర్శి నాంపల్లి, ఉపసర్పంచ్ మల్లేష్, అక్బర్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు





## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి : రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్

**ఆదిలాబాద్ జిల్లా మార్చి 11 (ప్రజాస్వరం)**

పరీక్షలను భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొంటే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించగలరని తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ అన్నారు. నిర్మల్ జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థుల కోసం బుధవారం స్థానిక కాలేజీ కేంద్రంలో నిర్వహించిన పరీక్షల ప్రేరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.పదో తరగతి పరీక్షలు దగ్గరపడుతున్న కొద్దీ విద్యార్థుల్లో ఆందోళన పెరుగుతుందని పేర్కొన్న ఆయన, ఒత్తిడికి లోను కాకుండా నిర్భయంగా శ్రద్ధతో చదువుకోవాలని సూచించారు. దృఢమైన సంకల్పం మరియు ఆత్మవిశ్వాసం ఉంటే పరీక్షల సమయంలో ఎలాంటి భయాందోళనలు ఉండవని తెలిపారు. విద్యార్థులు తమ మనస్సును ప్రశాంతంగా ఉంచుకుని, ఇతరులతో పోలికలు చేసుకోకుండా సమయ ప్రణాళిక మరియు విషయ ప్రణాళికతో సిద్ధం కావాలని చెప్పారు. పరీక్షకు వెళ్లే రోజు ఉదయాన్నే సంతోషంగా నిద్రలేవాలని, అవసరమైన వస్తువులను ముందురోజే సిద్ధం చేసుకోవాలని సూచించారు. పరీక్ష గదిలో కూర్చున్న తర్వాత కొద్ది నిమిషాలు దీర్ఘ శ్వాస తీసుకోవడం ద్వారా మనస్సు ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రశ్నపత్రాన్ని పూర్తిగా చదివి వచ్చిన ప్రశ్నలకు స్పష్టంగా సమాధానాలు రాయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు స్రవంతి జ్యోతి, స్వాతిక, మౌనిక, లక్ష్మి పాల్గొన్నారు

## వికాస్ హై స్కూల్ వార్షికోత్సవం..

తూప్రాన్ మార్చ్ 11 ప్రజాస్వరం పూర్ణరాజ్ గౌడ్ ప్రతినిధి మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పట్టణంలో గత 10 ఏళ్ల క్రితం స్థాపించబడిన వికాస్ హై స్కూల్ పదో వార్షికోత్సవంలో బుధవారం రోజు శివ సాయి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ హాజరయ్యారు విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక నృత్యలతో మున్సిపల్ చైర్ పర్సన్ రజిని మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్య పట్ల కలిగి ఉండాలని విద్యతోపాటు క్రీడలలో నైపుణ్యత కనబరిచి ఏ రంగంలో ఆసక్తి ఉంటే ఆ రంగాన్ని ఎంచుకొని ముందుకు పోవాలన్నరు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సమతా కాశిరెడ్డి ఓడిఎఫ్ సింగర్ రాములు గౌడ్ నర్సంపల్లి సర్పంచ్ భాస్కర్ ఇమాంపూర్ సర్పంచ్ స్వరూప నవీన్ గౌడ్ వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## వివాహేతర సంబంధానికి మహిళా ప్రాణం బలి....

- **వెండి, బంగారం ఆభరణాల స్వాధీనం..**
- **24 గంటల్లో కేసు ఛేదించిన పోలీసులు.....**

**మెదక్ మార్చ్ 11 ( ప్రజా స్వరం)**





అక్రమ సంబంధం, బంగారు, వెండి నగల కోసం ఓ మహిళ ప్రాణాన్ని తీసుకున్న సంఘటన ఏడుపాయల సమీపంలో చోటు చేసుకుంది. బుధవారం మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో డీఎస్పీ ప్రసన్న కుమార్ హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్నపేట మండలం కోడపాక గ్రామానికి చెందిన సులోచన, రామాయంపేట మండలం నస్కల్ గ్రామానికి చెందిన బానోతు భూలి మెదక్ కు అడ్డ కూలి గా పని కోసం వచ్చారని అన్నారు. ఈ తరుణంలో నిజాంపేట మండలం నగరం గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీ కొమ్మాట రాజు వీరికి పరిచయం ఏర్పడి వారిందరితో ఒకరికి తెలియకుండా మరొకరితో వివాహేతర సంబంధం కొనసాగించడం జరిగిందని తెలిపారు. ఇదే క్రమంలో కొద్ది రోజులుగా సులోచన వారితో తరచూ అనుమానం తో గొడవ పడేదని, ఆమె అడ్డు తప్పించేందుకు ఇద్దరు పథకం ప్రకారం ముగ్గురు కలిసి ఏడుపాయల కు వెళ్లారని పేర్కొన్నారు. అక్కడ మద్యం కొనుగోలు చేసి రాజు వారు చెల్మే కుంట వద్ద మద్యం సేవించి మాట మాట పెరగడంతో భూలి సులోచన కళ్లు పట్టుకోగా రాజు కర్ర తో సులోచన మొహం పై బలంగా కొద్దడంతో ఆమె అక్కక్కడే మృతి చెందడం జరిగిందని అన్నారు. అనంతరం ఆమె వద్ద ఉన్న బంగారు, వెండి నగలను మొబైల్ ను తీసుకుని నిందితులు అక్కడి నుంచి పరారయ్యారని అన్నారు. మృతురాలి సోదరుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ఆధారంగా 24 గంటల్లో ఛేధించామని తెలిపారు. త్వరితగతిన కేసు పరిష్కారం చేసినందుకు కృషి చేసిన డీఎస్పీ ప్రసన్న కుమార్ ను, సీఐ జార్జ్, రాజశేఖర్ లను, ఎస్ఐ ను ఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు.





